కదు నన్నలయించకు కౌఁగిటఁ గూడే నంటా
పుడివోని పూవువలె నుందువు గాని
అదరి శ్రీవేంకటేశ అలమేలుమంగ నేను
తడవి కూడితి మాతోఁ దమక మేఁటి కయ్యా. ॥ యెక్క ॥ 1

ధవళి

చిత్తము నొచ్చేవు సుమీ చెలియచేఁతలకును
బత్తి నీపైఁ జేయుటకు పాదువలె నాయను ॥ పల్లవి ॥
పువ్వులచెండు వేసెఁ బొలఁతి నిన్నిసుమారు
రవ్వలుగ నవి నీ పురమునఁ దాఁకె
జవ్వని దనకు చాల సరి దాఁకించె నని
చివ్వన నీకుఁ జూపి చెప్పినయ ట్లాయను ॥ చిత్త ॥
రతికి దగ్గరఁగాను రాకు మని చేతఁ బట్టె
మతకాన నంతలోనే మర్మము సోఁకె
సతిని చేయి వట్టి సరిఁ బెండ్లియాడుటకు
జతనాన నిదియే సూచనలై నిలిచెను ॥ చిత్త ॥
యెదురుమాట లాడి ఇంతి పాదానఁ జిమ్మఁగా
చెదరి నీవు మొక్కేటిశిరసు దాఁకె
అదన శ్రీవేంకటేశ అలమేలుమంగ యాకె
పుదుటునఁ గూడె నిదే పుంకువలై మెరసె. ॥ చిత్త ॥ 2

సామంతం

ఆన లేల పెట్టుకొనే వప్పటి నీవు
లోనై నే నీ కుండితే లోక మైనా మెచ్చునా ॥ పల్లవి ॥
మచ్చికతో నాపెయింట మాపుదాఁకా నుండి వచ్చి
నచ్చుల నా మన సెట్టు నమ్మించేవు
అచ్చపు మగవాఁడవు అంగనతో నొంటి నుంచే
నెచ్చెలులైనా నిన్ను నింద లాడకుందురా ॥ ఆన ॥

ముత్తెపు ముంగిట ముదిత నడవఁగా
వుత్తముఁడే చెలివురమునసూ
చిత్తరువు వ్రాసి చెలఁగి వచ్చె నొ౹
జొత్తు మాని యిటు చూపరుగా ॥ యీడ ॥

కొత్త చవికెలోఁ గొమ్మ నిలిచితే
హొత్తునఁ దలఁబాలు వోసెనటా
యిత్తల శ్రీవేంకటేశుఁడు నవ్వుచు
హత్తి సతి గూడె నని పాదరుగా. ॥ యీడ ॥ 38

సౌరాష్ట్రం

యెఱపరికము లేల యెంత సేసేవూ
[1]తఱవాతి పనులకుఁ దడవు గాదా ॥ పల్లవి ॥

కన్నుల కలికి నీకుఁ గాచుకున్న దదివో
వెన్నెలబయట నీవు విచ్చేసు దాఁకా
న న్నేల యెలయించేవు నాతో నేల నవ్వేవు
యిన్నేసి మాయలకుఁ జో టీడ నున్నదా ॥ యెఱ ॥

ఆసలఁ బొరుగుచెలి ఆలకించినదివో
వేసాల నీ మాట లెల్ల విన్నదాఁకాను
గాసిఁబెట్టకు నన్ను నేకతములు మాను నాతో
నీసటల కింతేసికల్లా నే నోపెనా ॥ యెఱ ॥

మునుపే ని న్నాపె గూడి మోము చూచినదివో
ననుపై సోరణగండ్ల నవ్వు కొంటేసు
యెవసితి విదె నన్ను యిప్పుడె శ్రీవేంకటేశ
చెనకే నీ చేఁతలకు చెప్ప నున్నదా. ॥ యెఱ ॥ 39

సామంతం

యిప్పుడే విచ్చేసితి వింక నేలా
అప్పటప్పటి యాసల నలసె నా మనసూ ॥ పల్లవి ॥

---

1. తఱవాతి యని యుండవలెను, ప్రాసకై ఱ వ్రాయబడినది.

అలమేల్మంగలో నవ్వు అరచేతిలోని పువ్వు
లలిఁ దారుకాణించరే లలనలాల
యిల శ్రీవేంకటేశ్వరుఁ డియ్యకొని యున్నాఁడేమో
కలసెఁ దొలుతే యింకాఁ గరుణ వుట్టించరే ॥ తామే ॥ 120

421–వ తేకు దేసాళం

యేమైనా వి న్ననేనా యింతి నేఁడు
చేముంచి యింతలో నేల సిగ్గువడే వయ్యా ॥ పల్లవి ॥

వెలఁది విను మెచ్చితే విన వేడుక గాదా
నలువంకా సొలసితే నవ్వు రాదా
తలఁచి నీకు మొక్కితే దయ వుట్టవలదా
చెలఁగి యిందుకు నేల సిగ్గువడే వయ్యా ॥ యేమై ॥

సారె విన్నుఁ జూచితేను సంతోసించఁ దగదా
చేరి మాటాడితే పొందు సేయఁ జెల్లదా
కూరిమి దెలిపితేను గుట్టున నుండవలదా
జీరలచెక్కుల నెంత సిగ్గువడేవయ్యా ॥ యేమై ॥

కడలేక వూఁకొంటే కతచెప్ప సందు గాదా
యెడ మిచ్చితే పందుండ నింపులు గావా
అడరి శ్రీవేంకటేశ యలమేల్మంగఁ బెండ్లాడి
[1]చిడిముడి నీ వెట్టు సిగ్గువడేవయ్యా. ॥ యేమై ॥ 121

పాడి

యేమయ్యా యేనుగతోడి యేలాట [2]లిఁక నీకేల
కామించి నీకు నీవే కరుణించేవు గాక ॥ పల్లవి ॥

సింగారించుకొన్నవిన్నుఁ జేరి సంతోసించుఁ గాక
అంగన యెఱుఁగునా ఆ సుద్దులు
ముంగిట నీవుండఁగాను ముంచి కైలా గిచ్చుఁ గాక
సంగతి యెందు వోయే వని సారె విన్ను నడుగ ॥ యేమ ॥

1. తే. పా.—చిటుముడి, 2. తే. పా.—లికనేల,

యెన్ని తలపోఁతలతో నెంచుకొని వుండినాను
కన్నులఁ బతిఁ జూడక కాంత దీరునా
సన్నలు వేడుకతోడ సారె సారెఁ జేసినాను
విన్నపము సేయక వెసఁ దనివారునా ॥ జానో ॥

చాయవాటుగా నెట్టు సరసము లాడినాను
చేయి చాఁచి పెనఁగక చెమరించునా
పాయపుమదాన నెంత పచ్చిదేర నవ్వినాను
రాయడిరతులఁ గాక రంజకము పుట్టునా ॥ జానో ॥

ఆసల లోలోనెంత ఆరడిఁ బొరలినాను
నేసవెట్టి పెండ్లాడక చే చిక్కునా
యీసరి నలమేల్మంగ నేను శ్రీవేంకటేశుఁడు
వాసితోఁ దా నన్ను నిలువరెఁ గూడకుండునా. ॥ జానో ॥ 131

ముఖారి

యిదివో నీతోడిపొందు యిట్లానే కదవయ్యా
సదరాననే వచ్చి జాజుకొనెఁ గూరిమి ॥ పల్లవి ॥

సుద్దులువలెనే వుండు సొలపులసరసాలు
కొద్దితో మఱవరాదు గుండెలు మోచు
అద్ది వూరకున్న ట్టుండు ఆనకపు కాఁపురాలు
ముద్దు ముద్దువలె నౌను మోవరాని మోపులు ॥ యిది ॥

చేటలువలెనే వుండు తెలిఁగన్నుల చూపులు
[illegible]
[illegible] పేడేలు
మేటి సమరతులలో ముక్కిలిఁ జొక్కించును ॥ యిది ॥

సులభాలువలె నుండు చుట్టుకొన్న కూటములు
తలపించఁ దలపించ తమి రేఁచును
యెలమి శ్రీవేంకటేశ యే నలమేలుమంగను
కలసితి విఁక [illegible] కొణాచులై యుండునూ. ॥ యిది ॥

1. తే. పా. – [illegible]

అండనున్న యీ లేమ నంటితే దోసము గాదు
నిండుఁ గౌఁగిట నీవు నించవయ్యా
కొండల శ్రీవేంకటేశ కోరి యలమేల్మంగను
దండిగా నేలితి విట్టె దయ సేయరాదా ॥ సెలవి ॥ 309

ముఖారి

యెఱుఁగమి సేసుకొన నేఁటికే నీకు
యెఱుకతోనే చనవియ్యవయ్యా ॥ పల్లవి ॥

చిలుకుఁజూపులతోడ సెలవి నవ్వులతోడ
నిలుచున్న దెవ్వతో నీ ముందరను
మొలకచన్నులు గొంత మొనలు గదలఁగాను
సొలసీ నప్పటి నిన్నుఁ జూడవయ్యా ॥ యెఱుఁగ ॥

తీగెమాట లాడుకొంటా తేరి సన్న సేసుకొంటా
బాగుగా నెవ్వతో నీపక్క నున్నది
చేగదేరి మొనగోరి చిమ్ము లమరఁగాను
సోగచేతులు చాఁచీని చూడవయ్యా ॥ యెఱుఁగ ॥

విరులు గానుక యిచ్చి వేమారుఁ గొచ్చి కొచ్చి
పరగఁ గొలువుసేసెఁ బాయ కెవ్వతో
యిరవుగ శ్రీవేంకటేశ నన్ను నేలితివి
సొరిది నాపెమొగము చూడవయ్యా. ॥ యెఱుఁగ ॥ 310

నాదరామక్రియ

యింక నేలే వెఱపు యింత నేసే నావిభుఁడు
లంకె లొనరెను మా లాగు లెల్లా మంచివే ॥ పల్లవి ॥

చనవు గలుగువారి చరిత లెల్లాఁ జెల్లు
మన సొక్కటైనవారి మాట లీడేరు
తనివిఁబొందినవారి తలఁపులు చక్కనుండు
ననిచినవారి సన్నలు చవు లవును ॥ యింక ॥

వయసూ నణఁచరాదు వసంతుఁడూఁ దోడుగాఁడు
ప్రియుఁ డిట్టే వచ్చెనాకు భేదమూఁ గాఁడు
దయతో న న్నేలె నితఁడే శ్రీవేంకటేశుఁడు
నియతి నారతులలో నేరు పెట్టున్నదో. ॥ బొగా ॥ 337

లలిత

ముక్కుమీఁదివేలితోడ ముందట నుండేఁ గాక
వక్కణగా తనతో నే వాదించ నేలే ॥ పల్లవి ॥

సాకిరి చెప్పి నిజాలే సారెకు నెరపఁగాను
కైకొని వినేఁగాక కా దన నేలే
జోకలుగాఁ దన మేనిచొప్పులు చూపి మోపి
నాకు నాకే సెలవుల నవ్వఁగ నేలే ॥ ముక్కు ॥

వాడివట్టుకొని నన్ను నొరఁబరచి చెప్పఁగా
వడిగా నూఁకొనేఁ గాక వద్దన నేలే
తడఁబడే పెదవ దప్పికిఁ బన్ని రిచ్చి
అడి [illegible] న్ను నడుగ నేలే ॥ ముక్కు ॥

పక్కనఁ దన [illegible] పలుమారుఁ జెప్పఁగాను
లెక్కలు పెట్టేఁగాక లే దన [illegible]
ఇక్కువతో శ్రీవేంకటేశుఁడు తా నన్నుఁ గూడె
మొక్కితిఁ దన నేరుపు మెదలించ నేలే. ॥ ముక్కు ॥ 338

రామక్రియ

యెఱుఁగ కడిగితేను మొగ్గాయనా
తఱితో సిగ్గువడే భగవ నీవు ॥ పల్లవి ॥

యెలమి నీవద్దియింతి కే మౌదు వంటేను
అలవోకగాఁ జెప్పె వదేరా నీవు
మలసి మీయిద్దరికి మంచి యీ దొ నంటేను
సెలవుల నవ్వేవు చేరి యేమీ నీవూ ॥ [illegible]ఱు ॥

మచ్చిక సేయఁగానే మనసు సాదించ నేల
యిచ్చగించి వుండుటే యింపుఁ గాకా
అచ్చలాస నవ్వఁగాను అనుమానించఁగ నేల
కుచ్చి కౌఁగిలించుకొంటే సుఖులౌఁ గాకా ॥ పూర ॥

కూడిమాడి వుండఁగా నీ గుణాలు వెదక నేల
జోడైన రతులఁ బొంది చొక్కుట గాకా
యీడనే శ్రీవేంకటేశుఁ డేలె నన్ను నింతలోనె
వాడికలు సేసుకొంటే వసమౌఁ గాకా. ॥ పూర ॥ 360

471-వ రేకు **హిజ్జిజి**

ఇంత గుట్టు సేసుకొని యేమి గట్టుకొనేవే
చెంతనుండి యాసతోనెఁ జెనకఁగాను ॥ పల్లవి ॥

కలువకన్నులచూపు గాటఁ బోసుకొనేవటే
పొలసి మోమెత్తి యిటు చూడఁ జాలవు
వలనైన చిరునవ్వు వడ్డి రెచ్చుకొనేవటే
వెలయ నీ వెంత నవ్వించినా నగవు ॥ ఇంత ॥

కొండలవంటి కుచాలు గూటఁ బెట్టుకొనేవటే
దండిగాఁ బయ్యద మూసి దాఁచుకొనేవు
పండిన జవ్వన మిదె పాఁతర వేసేవటే
వుండబో ముసుఁగు వెట్టు కూరకే [1]వున్నదానవు ॥ ఇంత ॥

ముచ్చట మాటలాడక మూట గట్టుకొనేవటే
తచ్చన మోనముతోఁ బెదవు లెత్తవు
ఇచ్చటఁ జుట్టమ వైతి వేసు శ్రీవేంకటేశుఁడు
మచ్చిక లన్నిటాఁ జల్లి మంతన మాడేవు. ॥ ఇంత ॥ 361

**లలిత**

ఔనయ్య మంచివాఁడ వండకు వచ్చినదాని
పూని యలయించే వింత కోపునటవయ్యా ॥ పల్లవి ॥

1. తే. పా.—వుందానవు.

